జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, ఏప్రిల్ 8, 2024 పేజీలు : 04

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం




- పుడ్డు సరిగా లేదని విద్యార్థిని చెప్పడంతో తల్లిదండ్రుల ముందే చితకబాదిన ప్రిన్సిపల్ నిర్మల.!
- భయాందోళనలో తల్లిదండ్రులు.!

గంభీరావుపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఐదవ తరగతి చదువుతున్న ఎడ్ల యశస్విని అనే విద్యార్థిని తల్లిదండ్రుల ముందే చితకబాదిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే.. గంభీరావుపేట మిగతా 2లో..

# నేతన్నలు చస్తున్నా చలించరా?

- ఆదుకోవడం మానేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలు చేస్తాయా?
- రెండు పార్టీల వల్లే ఈ దుస్థితి నెలకొంది
- పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు ఈనెల 10న సిరిసిల్లలో దీక్ష చేస్తున్న..
- తక్షణమే రూ.270 కోట్ల బకాయిలు చెల్లించాల్సిందే
- వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాల్సిందే
- విద్యుత్ సబ్సిడీని పునరుద్ధరించాల్సిందే
- యార్న్ సబ్సిడీ ఇవ్వాల్సిందే
- వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాల్సిందే...
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ డిమాండ్
- ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీనారాయణ కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన సంజయ్



సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి) : "వస్త్ర పరిశ్రమలు మూతబడి నెలలు గడుస్తున్నా పట్టించుకోరా? తినడానికి తిండిలేక నేతన్నలు చస్తున్నా చలించరా? ఆదుకోవాల్సిన పాలకులు రాజకీయాలకే పరిమితమవుతారా?''అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. శనివారం సిరిసిల్ల విచ్చేసిన బండి సంజయ్ ఆత్మహత్య చేసుకున్న లక్ష్మీనారాయణ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే కుటుంబ సభ్యులకు రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందించారు. ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న లక్ష్మీనారాయణ కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. లక్ష్మీనారాయణ కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూస్తే బాధేస్తోంది. కుటుంబాన్ని పోషించలేక లక్ష్మీనారాయణ ఆత్మహత్య చేసుకోవడం కలిచివేసింది. లక్ష్మీనారాయణ భార్య అనారోగ్యంతో బాధ పడుతోంది. తినడానికి మిగతా 2లో..



బీఆర్ఎస్ నేతలకు

# హఠాత్తుగా రైతులు గుర్తుకు వచ్చారా?

**డా.కవ్వంపల్లి, సత్యనారాయణ, మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ అస్సెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పురుమల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో కలిసి నేడు డిసిసి కార్యాలయంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలకు నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్ల జిల్లాల్లో దాదాపు 20వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10వేలు సహాయం చేస్తామని దీనికోసం తక్షణమే రూ.228కోట్లు విడుదల చేస్తామని, కౌలు రైతులకు సైతం పరిహారం ఇస్తామని, 10రోజుల్లోనే సహాయం అందజేస్తామని కేసీఆర్ ప్రకటించిన కేసిఆర్ రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. అధికారం పోయేటప్పటికి బీఆర్ఎస్ నేతలకు హఠాత్తుగా రైతులు గుర్తుకు వచ్చారు. పంట పొలాలు కూడా గుర్తుకు వస్తున్నాయి. 2017లో రైతులకు బేడీలు వేసి, ఇప్పుడు రైతు దీక్షల పేరుతో మొసలి కన్నీరు కారిస్తే రైతులు నమ్ముతారా..? వర్షాభావం వల్ల ఏర్పడిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరువు వచ్చిందని ప్రజలకు బూటకపు మాటలు చెబితే మిగతా 2లో..



# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు తోడ్పడాలి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ఇల్లంతకుంట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు కూడా తమవంతు తోడ్పాటునందించాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మానకొండూర్ నియోజవర్గంలోని ఆరు మండలాల మీడియా మిత్రుల ఆత్మీయ సమ్మేళంలో ఆయన మిగతా 2లో..

# ప్రజాపాలన కాదు... ప్రతీకార పాలన

**డా.ఆర్. ఎస్.ప్రవీణ్ కుమార్**

**కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారు**

**బోయినపల్లి వినోద్ కుమార్**




కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన పేరుతో ప్రతీకార పాలన సాగిస్తున్నారని భారత రాష్ట్ర సమితి నాగర్ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన పార్టీ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ వేదికగా ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి,ప్రజలను మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా గారడీల పాలన సాగిస్తున్నారని విమర్శించారు.కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో భారాస నేతలపై పోలీసులపై అక్రమ కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు అక్రమ కేసులకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని దోపిడీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు.రాబోయే పార్లమెంటు ఎన్నికలు వంద రోజుల అబద్దాల కాంగ్రెస్ ప్రభుత్వం,పదేళ్ల నిజమైన మిగతా 2లో..



# మోదీ, సంజయ్ గాలి వీస్తోంది

- **కరీంనగర్ లో బీజేపీకి గతం కంటే రెట్టింపు మెజారిటీ తథ్యం**
- **రాష్ట్రంలో 10 కంటే ఎక్కువ సీట్లు రాబోతున్నయ్**
- **బీఆర్ఎస్ కు ఓటేసేందుకు ఎవరూ సిద్ధంగా లేరు**
- **పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జి అభయ్ పాటిల్ వెల్లడి**
- **కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీ నేతలతో సమావేశం**

ప్రజా జ్యోతి కరీంనగర్ ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీతోపాటు బండి సంజయ్ గాలి వీస్తోందని బీజేపీ పార్లమెంట్ ఎన్నికల రాష్ట్ర ఇంఛార్జీ అభయ్ పాటిల్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి బండి సంజయ్ గతంలో పోలిస్తే రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి 10 కంటే ఎక్కువ ఎంపీ సీట్లు రాబోతున్నాయని చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని శుభమంగళ కన్వెన్షన్ లో కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల మేనేజ్ మెంట్ కమిటీతో అంతర్గత సమావేశం నిర్వహించారు. అభయ్ పాటిల్ తోపాటు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీజేపీ గెలుపు కోసం నిర్వహించాల్సిన సభలు, సమావేశాలు, కార్యక్రమాలపై అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. మోదీ ప్రభుత్వం దేశం కోసం చేపట్టిన విప్లవాత్మక చర్యలతోపాటు ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మీడియాలో ప్రచారం చేయాలని కోరారు. అందులో భాగంగా సామాజిక వర్గాల వారీగా సమావేశం నిర్వహించాలని సూచించారు. అట్లాగే యువత, మహిళ, కార్మికులుసహా వివిధ వర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని కోరారు. అనంతరం అభయ్ పాటిల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ, బండి సంజయ్ గాలి వీస్తోందని, వీటిని ఓట్ల రూపంలో రాబట్టాలంటే పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల అధ్యక్షుల పాత్ర కీలకమన్నారు. ఇకపై ప్రతి కార్యకర్త పోలింగ్ తేదీ నాటికి ప్రతి ఓటర్ ను మూడు సార్లు కలిసి బీజేపీకి ఓట్లు వేసేలా ప్రచారం నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో తిరుగుతున్నామని, అన్ని సర్వేలను పరిశీలిస్తున్నామని... ఏ సర్వే చూసినా 8 నుండి 12 సీట్లు రావడం ఖాయమనే చెబుతున్నాయని తెలిపారు. ‘‘40 ఏళ్లుగా బీజేపీలో కొనసాగుతున్నానని, నాకున్న అనుభవం మేరకు చెబుతున్నా. రాష్ట్రంలో బీజేపీకి 10 కంటే తక్కువ ఎంపీ సీట్లు వచ్చే అవకాశమే లేదు. తక్కువొస్తే నన్ను అడగండి’’అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలెవరూ బీఆర్ఎస్ కు ఓటేసేందుకు సిద్ధంగా లేరని చెప్పిన అభయ్ పాటిల్... గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓటేసిన ప్రజలంతా ప్రత్యామ్నాయ పార్టీలవైపు దృష్టి సారించారని చెప్పారు. రాష్ట్రంలో మోదీ, సంజయ్ గాలి వీస్తున్నందున ఆయా ఓట్లను బీజేపీకి పడే విధంగా చేయడంలో కార్యకర్తల పాత్రే కీలకమని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల విషయానికొస్తే.... గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈసారి బండి సంజయ్ రెట్టింపు మెజారిటీతో గెలవబోతున్నారని తెలిపారు. ఆర్థిక ప్రగతిలో దేశాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతూ ప్రజలకు అభివృద్ధి , సంక్షేమ ఫలాలు అందిస్తున్న నరేంద్రమోదీ వంటి మహానుభావుడు ఒకవైపు... తానే తెలివైన నాయకుడినని భ్రమించే నాయకుడు రాహుల్ గాంధీ ఒకవైపు ఉన్నారని... ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మాత్రం మోదీవైపే ఉన్నారని చెప్పారు. పోలింగ్ బూత్ ల వారీగా పనితీరుపై అంచనా వేస్తున్నామని, ఈ విషయంలో కఠినంగా ఉంటామన్నారు. ఎవరేమనుకున్నా తాను పార్టీ కోసం పనిచేస్తానని, వారం రోజుల్లో మళ్లీ కరీంనగర్ కు వస్తానని తెలిపారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం

మొదటిపేజీ తరువాయి..
మండలంలోని నర్మాల గ్రామానికి చెందిన ఎడ్ల ఎల్లం కూతురు ఎడ్ల యశస్విని గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. పాఠశాలలో భోజనం సరిగా ఉండకపోవడంతో చర్మంపై దద్దుర్లు రావడంతో 15 రోజుల క్రితం చర్మ దవాఖానాలో చూపించి మళ్లీ తిరిగి వారం రోజుల క్రితం పాఠశాలలో చేర్పించారు. కూతురు యశస్విని చూద్దామని పాఠశాలలోకి వెళ్లి ఎలా ఉన్నావ్ అమ్మా అని అడగడంతో, ఫుడ్డు సరిగా ఉండటం లేదు అన్నంలో పురుగులు కూడా వస్తున్నాయని చెప్పడంతో ఆగ్రహించిన ప్రిన్సిపల్ నిర్మల తల్లి దండ్రుల ముందే చితక బాధిందని తల్లిదండ్రులు ఆరోపించారు. మా కండ్ల ముందే మా పిల్లలను ఇలా చితక బాదుతుంటే మేము లేనప్పుడు మ పిల్లలపై ఆమె ప్రవర్తన ఎలా ఉందోనని పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. గురుకుల పాఠశాలలో 600 పైచిలుకు విద్యార్థులు విద్యను దూరప్రాంతాల నుండి వచ్చి అభ్యసిస్తున్నారు. దాదాపు అందరి పిల్లలపై ఈమె ఈ విధంగా ప్రవర్తిస్తుందని తల్లిదండ్రులు లో లోపల కుమిలిపోతున్నారు. ఎవరైనా విద్యార్థులు లోపల జరిగే విషయాలు బయటకి తల్లిదండ్రులకు చెబితే వారిని టార్గెట్ చేసి వారిపై తీవ్రస్థాయిలో ప్రతాపం చూపిస్తుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాల తామే సొంతంగా కళాశాల నిర్మించుకున్నట్టు పై అధికారుల మన్నలు పట్టనట్టు వ్యవహరిస్తుందని ఆరోపణలు కూడా ఉన్నాయి. గతంలో కూడా ప్రిన్సిపాల్ నిర్మలపై విద్యార్థుల తల్లిదండ్రులు పలు ఆరోపణలు చేయడంతో విలేకరులు కళాశాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపణలపై ప్రిన్సిపాల్ వద్ద వివరణ కోరుదామని వెళ్ళగా విలేకరులపై ప్రిన్సిపాల్ అసభ్య పదజాలంతో దూషించారనీ. వారి తీరుపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. అయినప్పటికీ తమ తీరు మార్చుకోవడం లేదని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు పాత్రికేయులు తోడ్పడాలి

మొదటిపేజ తరువాయి..
మాట్లాడారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ,ప్రైవేటు భూముల ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగాయని, మానకొండూర్ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు.బీఆర్ఎస్ పాలనలో నిర్నిరోధంగా సాగించిన రసమయి భూకబ్జాలు, అక్రమాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ,ప్రైవేటు భూములను కబ్జా చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని,ఆస్తుల సంపాదించుకోవాలన్న తపన తనకెంత మాత్రం లేదన్నారు. తాను ఉద్దేశపూర్వకంగా తప్పిదాలకు పాల్పడబోనని, నా వల్ల ఏదేని తప్పిదం జరిగితే సవరించుకోవడానికి కూడా సంశయించబోనన్నారు.నియోజవర్గంలోని పాత్రికేయులందరితో తనకు సత్సంబంధాలున్నాయని, వృత్తిపరంగా వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు, సమస్యల గురించి తనకు తెలుసునన్నారు. ఎన్నికల అనంతరం జర్నలిస్టుల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.2014 నుంచి ప్రధాని నరేందర్ మోడీ గ్రాఫ్ పడిపోతున్నదని, స్కామ్ లతో ఆయన పాలన అవినీతిమయమైందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు.ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం అతి పెద్ద స్కామ్ గా అవతరించిందని, లిక్కర్ వంటి స్కామ్ లలో నిందితులుగా ఉన్న వ్యక్తులకు సంబంధించిన సంస్థలు, కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో జరిగిన ఎన్నికల బాండ్ల కొనుగోళ్లకు చెందిన డబ్బు బీజేపీ ఖాతాలో జమ కావడమే ఇందుకు కారణమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష పార్టీలపై ఎగదోయడం, బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు... ప్రతీకార పాలన

మొదటిపేజ తరువాయి..
పాలన అందించిన భారాసల మధ్య జరుగుతున్నాయన్నారు.రాష్ట్రం కరువు ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల ల పేరుతో గత ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్రలు చేస్తుంది తప్ప, ప్రజల సమస్యలు పరిష్కరించడంలేదని విమర్శించారు. మళ్లీ కేంద్రంలో మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేసి,మనుస్మృతి ఆధారంగా అలహాబాద్ లో కొంతమంది హిందుత్వవాదులు రాసిన హిందుత్వ రాజ్యాంగాన్ని అమలు చేస్తారని తెలిపారు. రాజ్యాంగం రద్దయితే హక్కులు కొలోతామని అన్నారు. రాజ్యాన్ని రక్షించుకునేందుకు పార్లమెంట్ ఎన్నికల్లో భారాసను గెలిపించాలన్నారు. జెండా మారినా అజెండా పేద ప్రజల పక్షమేనమి తెలిపారు. మసీదులు తవ్వే నాయకులు కావాలో, ప్రజా సమస్యలపై పార్లమెంటులో గళమెత్తే నాయకులను గెలిపించాలో ఓటర్లు తేల్చుకోవాలన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బోయినపల్లి వినోద్ కుమార్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో, సాధించిన తెలంగాణను 10 ఏళ్లు పాలించి అభివృద్ధిలో దేశంలో అగ్రగామిగా నిలిపిన భారాస అధినేత కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గత పదేళ్లు 24 గంటల విద్యుత్ ను అందించిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. ఆంధ్రా పాలనలో కరువుతో అల్లాడిన తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కట్టి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన పార్టీ భారాసదని అన్నారు. దేశంలో దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం బ్యాంకుల్లో ఎలాంటి పూచీకత్తు లేకుండా దళిత బంధును ప్రవేశ పెట్టి దళితులకు రు.10 లక్షలు ఆర్థిక సాయం చేసిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. భారాసతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతది తప్ప, కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాదన్నారు.ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, సీనియర్ నాయకులు తుల ఉమ, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నేతన్నలు చస్తున్నా చలించరా?

మొదటిపేజీ తరువాయి...
తిండిలేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్యలు కూడా కామన్ గా మారే పరిస్థితి రావడం దౌర్భాగ్యం. మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతన్నలను పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బతుకమ్మ చీరల బకాయిలు రూ.270 కోట్లు చెల్లించడం లేదు. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదు. దీంతో దిక్కులేక వస్త్రపరిశ్రమలు మూతపడ్డాయి. ఆదుకోవాలని ఆందోళన చేస్తున్నారు. చివరకు భిక్షాటన కూడా చేసినా స్పందించడం లేదు... ఇది మంచి పద్దతి కాదు.. తక్షణమే చనిపోయిన లక్ష్మీనారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలి. నష్టపరిహారం అందించి నేతన్నల్లో భరోసా నింపేలా చర్యలు తీసుకోవాలి. తక్షణమే రూ.270 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. అట్లాగే కొత్త ఆర్డర్లు ఇచ్చి వస్త్ర పరిశ్రమ యధావిధిగా కొనసాగేలా చూడాలి. 50 శాతం విద్యుత్ సబ్సిడీని పునరుద్దరించాలి. యార్న్ సబ్సిడీని కొనసాగించాలి. వర్కర్ టు ఓనర్ పథకాన్ని కొనసాగించాలి. అంతిమంగా నేతన్నలకు భరోసా ఇవ్వాలని కోరుతున్నా ప్రభుత్వంలో చలనం లేదు. దీనిపై గతంలో సీఎంకు లేఖ రాశాను. అయినా స్పందన లేదు. ఈ నేపథ్యంలో నేతన్నలకు అండగా ఉండటంతోపాటు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు ఈనెల 10న ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సిరిసిల్లలో ‘దీక్ష’ చేయాలని నిర్ణయించిన. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దీక్షకు సంఘీభావం తెలిపి విజయవంతం చేయాలని కోరారు.

## హఠాత్తుగా రైతులు
# గుర్తుకు వచ్చారా?

మొదటిపేజీ తరువాయి..
ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కెసిఆర్ ఇంజినీర్ అవతారం ఎత్తి నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లోపంతో గేట్లు కుంగిపోతే అందులోని నీటిని సముద్రంలోకి విడిచి కరువుకు కారణమైనారు. మా ప్రభుత్వంలో గడిచిన 3 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయల ఎల్.ఓ.సి పొందిన రోగుల వివరాలను, ఓవర్సీస్ స్కాలర్ షిప్ పొందిన విద్యార్థుల వివరాలు ఇస్తాము.. ఈ విషయంలో మా ప్రభుత్వంపై కేసిఆర్ చేసిన ఆరోపణలపట్ల పత్రికా ముఖంగా క్షమాపనలు చెప్పాలి.ఏం చేశామని బిజెపి నేతలు ఓట్లు అడుగుతున్నారు. భద్రాచలంలో ఉన్నది రాముని ఆలయం కాదా.. గుడిలో ఉండే దేవునితో రాజకీయాలు చేస్తున్న బిజెపి నేత బండి సంజయ్ నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధర తక్కువగా ఉన్నా పెట్రోల్ ధర తగ్గడం లేదు.కరీంనగర్ ప్రజలకు ఎంచేసినరో బండి సంజయ్ శ్వేత పత్రం విడుదల చేయాలి. ఎంపీ నిధులతో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి బిజెపి కి ఎలక్టోరల్ బాండ్స్ ఇచ్చిన వారికి అక్రమంగా కాంట్రాక్టులు కట్ట బెట్టినారు, కేసులను మాఫీ చేసినారు, బిజెపి పాలనలో దేశంలో జరిగిన కుంభ కోణాలను కప్పిపుచ్చి అవినీతిపరులను కాపాడుతున్నబిజెపి. బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఏనాడైనా తెలంగాణ విభజన అంశంపై మోడీ తో చర్చించినావా అని బండి సంజయ్ ను ప్రశ్నిస్తున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిజెపి బిఆర్ఎస్ నేతలు రోడ్డున పడ్డారు.గతంలో కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ కు ఓటు వేసిన ప్రజలు ఈ ఎన్నికల్లో ఆ పొరపాటు చేయకూడదని నిర్ణయించుకున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజ్ఞులైన తెలంగాణ ప్రజలను కోరుతున్నాము..నిన్నటి సభను విజయవంతం చేసిన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలుఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మానకొండూరు నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్ కుమార్, అనుబంధ సంఘాల అధ్యక్షులు కర్రసత్య ప్రసన్న రెడ్డి ,పులి ఆంజనేయులు గౌడ్ ,పడాల రాహుల్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, నాయకులు పంజాల స్వామి గౌడ్ ,మొరంపల్లి రమణారెడ్డి ,అంతగిరి వినయ్ కుమార్, పురుమల్ల మనోహర్, సొల్లు బాబు, కంది తిరుపతిరెడ్డి, సుధాకర్, నూనె గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు దేశ భద్రతకు సంబంధించినవి తెలంగాణ ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్

శంకరపట్నం, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి) తాను తీసుకున్న నిర్ణయము కొందరు ఊహించకపోవచ్చు, మరికొందరు నచ్చకపోవచ్చు, తెలంగాణ ఉద్యమ పోరాటం ప్రారంభ మైన నాటి నుండి జాతి నాయకుడిగా ఉద్యమ పోరాటాన్ని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షని శ్వాసగా పీల్చి ప్రాణాన్ని ఒడిసి పట్టుకొని పోరాడిన రాస మల్ల శ్రీనివాస్ ఆదివారం కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరి తన మనోగతాన్ని పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏర్పడిన పార్టీ, తెలంగాణ సెంటిమెంట్ తో గద్దెనెక్కిన పార్టీ, తెలంగాణ పేరునే పక్కకు పెట్టి, తెలంగాణ కోసం కొట్లాడిన వారిని విస్మరించి, తెలంగాణ ఆస్తిత్వాన్ని మర్చిపోయి, క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేక చేతులు కాల్చుకున్న వ్యవస్థ బిఆర్ఎస్ పార్టీది అయితే.. రాష్ట్రంపై, రాష్ట్ర వన రులపై, రాష్ట్ర పరిస్థితులపై కనీస అవగాహన లేకుండా అధికారమే ధ్యేయంగా అడ్డగోలు వాగ్దానాలు చేసి రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులను ఏర్పరిచి రైతుల దుఃఖానికి కారణం అవుతూ, కక్షసాధింపుల పర్వానికి తెరలేపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. రాష్ట్రానికి సంబంధించిన విషయంలో జనం వారి నిర్ణయాన్ని శాసనసభ ఎన్నికల లోనే తీసుకున్నారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు దేశ భవిష్యత్తు, దేశ భద్రతకు, దేశ ఔన్నత్యా నికి సంబంధించినవి కావున ప్రపంచ దేశాల్లో భారత్ సగర్వంగా తలెత్తుకుంటుంది అంటే అలాగే భారతదేశం భవిష్యత్తు బాగుండాలంటే ప్రస్తుతం దేశానికి ఒకే ఒక నాయకుడి అవసరం ఉన్నది అది నరేంద్ర మోడీ గారు అని చెప్పడానికి సందేహించాల్సిన అవసరం లేదు. అందుకే భారతదేశానికి మరొక మారు ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ చేయుటకు అందులో భాగంగా కరీంన గర్ పార్లమెంటరీ స్థానం నుండి బండి సంజయ్ గారిని



గెలిపించుకొనుటకు భారతీయ జనతా పార్టీ లో చేరడం జరిగినది. నా వ్యక్తిత్వం తెలిసిన వారు నన్ను అర్థం చేసుకుంటారని ఈ నా కొత్త ప్రయాణంలో నాకు తోడుగా అండగా ఉంటూ సహకరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు.



## ఉచిత ఆరోగ్య శిబిరం

కథలాపూర్, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని భూషణరావుపేట గ్రామంలో ఆదివారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వ హించినట్లు గ్రామీణ వైద్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వైద్య శిబిరాన్ని మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి ప్రారంభించారు. శిబిరంలో సుమారు 2 వందల మంది రోగులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి, మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి నిరుపేద గ్రామీణ ప్రజలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కూన సులోచన శ్రీనివాస్, బద్దం మహేందర్, పురుకుటపు గంగారెడ్డి, వంగరి నాగరాజు, పచ్చిమట్ల సత్య నారాయణ, ఉత్కం దేవేందర్ గౌడ్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి దర్శించుకున్న జడ్జి పావని



మల్యాల, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి ని ఆదివారం కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి జి.పావని దర్శిం చుకున్నారు.ఆలయ అధికారులు వేద పండితులు ఆమెకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనం తరం స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

### కాంగ్రెస్ పార్టీఎంపీ అభ్యర్థిగడ్డం వంశీని కలిసిన సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సాయి



కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్7 కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినే టర్ గా పనిచేస్తున్న బొడ్డుపల్లి సాయి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం పట్టుకుని కేసు నమోదు

శంకరపట్నం ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం, ఎగ్లాస్ పూర్ గ్రామానికి చెందిన గొలుసు దుకాణ నిర్వాహకుడు మద్యం విక్రయించడానికి కేశవపట్నంలోని మద్యం దుకాణంలో రూ.3210ల విలువ గలిగిన మద్యం కొనుగోలు చేసి గ్రామానికి తిరిగి వెలుతుం డగా కేశవపట్నంలో పోలీసులు పట్టుకొని రక్షకభట నిలయా నికి తరలించి కేసు నమోదు చేశామని ఆదివారం రక్షకభ టుల ఉపాధికారి పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.

## అపన్నహస్తం అందించి నా భర్తని బ్రతికించండి

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ) : రెండు కిడ్నీలు చెడిపోయి, చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్తని ఆపన్న హస్తం అందించి బ్రతికించండి అంటూ దాతల్ని వేడుకుంటుంది ఒక భార్య. వివరాల్లోకి వెళ్తే మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సామల్ల తిరుపతి గత నాలు గేళ్లుగా రెండు కిడ్నీలు చెడిపోయి డయాల్సిస్ మీదే ఆధారపడి బ్రతుకుతున్నాడు. నాలుగే ళ్లుగా ఎలాంటి పని చేయకపోవడం పైగా ఉన్న డబ్బులు నెలసరి మందులకు కేటాయించ డంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా కుదేల యింది. ఇంతలోనే అతని కిడ్నీల ఆరోగ్యాన్ని పరిశీలించిన డాక్టర్లు కనీసం ఒక కిడ్నీని మార్పిడి చేస్తే తప్పా అతడు బ్రతడం కష్టం అని చెప్పడంతో, అతని భార్య లావణ్య తన కిడ్నీని ఇవ్వడానికి సిద్ధమయ్యింది. కానీ ఆపరేషన్ చేయడానికి మూడు లక్షల రూపాయలు కావాలని డాక్టర్లు చెప్పడంతో అట్టి డబ్బులు లేక ఆ దంపతులు ఇప్పుడు చావే శరణ్యం అంటూ ఆవేదన కు గురవుతున్నారు. ఇట్టి దారుణ పరిస్థితుల్లో ఆ దంపతు లకు దాతలు ఆశరగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాతలు తమకు తోచిన సహాయాన్ని ఉదుత భక్తిగా వారి ఫోన్ పే / గూగుల్ పే 8309424664 నెంబర్ కి చందా లేదా విరాళం రూపంలో పంపి వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### ఇబ్రహీంపట్నం ఐపీఎల్ ప్రీమియం క్రికెట్ లీగ్ సందర్భంగా

## గ్రామ యువకులకు జెర్సీలు అందజేత

**యువతరానికి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుంది మోహన్ యోగి**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ) : నేటి యువతే గ్రామలకు దేశానికి ఆదర్శం అని బోలేనాథ్ ట్రస్ట్ ఫౌండర్ మోహన్ యోగి అన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. యువతరానికి నావంతు సహకారం ఎల్లవేళ్లలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇబ్రహీంపట్నం మండలం బర్దీపూర్ గ్రామ బోలేనాథ్ కార్పల్ సేవ సంస్థ ట్రస్ట్ అధ్యక్షులు మోహన్ యోగి మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉత్సాహంగా రాణించాలన్నారు. నేటి యువతే రేపటి భవిష్యత్తు అని చెప్పడం జరిగింది. తన సొంత గ్రామం అయినా బర్దీపూర్ కి ఎల్లవేళల సేవకై నావంతు బాధ్యత ఎప్పటికీ ఉంటుందన్నారు రానున్న రోజుల్లో నవతరం ఆటల్లో,పాటల్లో,క్రీడల్లో, ముఖ్యంగా రాజకీయాల్లో ముందుకు రావాల న్నారు మాలాంటి వాళ్లను తలెత్తుకొని నిలబడేలా కృత్యాలని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## కరాటేలో ఉత్తమ ప్రతిభా కనబర్చిన బండలింగాపూర్ విద్యార్థులూ



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ) : జె.కె.ఎ. ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ బండలింగాపూర్ కరాటే శిక్షకులు నవీన్ అధ్వర్యంలో రెండవ బెల్ట్ పరీక్షా కార్యక్రమం జిల్లా ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ పర్యవేక్షణలో బండలింగాపూర్ గడి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ బెల్ట్ పరీక్షలో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బెల్ట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు మెరిట్ విభాగములో ప్రథమ స్థానంలో మహిత బంగారు పథకం,ద్వితీయ స్థానంలో శ్రీ హర్షిని వెండి పథకం, తృతీయ స్థానంలో మనితేజ్ కాంస్య పథకాలు సాధించారు. అనంతరము జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతులమీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలనుఅందజేశారు.ఇలాంటి యుద్ధ విద్యలాంటి కరాటే విద్యలు విద్యార్థుల వ్యక్తిత్వ, శారీరిక మానసిక వికాసానికి ఉపయోగ పడుతుందనీ, విద్యార్థులు, యువత ఆసక్తితో ఈ విద్యను నేర్చుకోవాలని కరాటే మాస్టర్ ప్రవీణ్ కుమార్ విద్యార్థు లకూ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్,కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ముఖీమ్ ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ముఖీమ్,ఉజగిరి శ్రీనివాస్, పూదరి రాము ,పుప్పాల భానుమూర్తి లతో పాటు మైనార్టీలు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య

మల్యాల, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ శివారులోని వెంకటేశ్వర్ల గుట్టపై గల చెట్టుకు ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో ఉరి వేసుకొని లక్ష్మి అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది.ఓబులాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ లక్ష్మి (38) అప్పుల బాధ భరించలేక తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్య చేసుకుందని భర్త బాబు తెలిపినట్లు సమాచారం.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి లక్ష్మీ మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి భర్త బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు-ఏళ్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు మరియు ఈరవేణి శ్రీనివాసల ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు గుండం నర్సయ్య హాజరై వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.వీరితోపాటు ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్,మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎదునూరి భాను చందర్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల విజయ రెడ్డి,సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి,నల్ల చారి తదితరులు పాల్గొన్నారు.



## ముత్తారం లో చిరుతల రామాయణం

**ప్రజలు ఈ రామాయణాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రవర్తించాలి**

ముత్తారం, ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో మూడు రోజుల నుండి మండల స్థాయి కళాకారులచే నిర్వహిస్తున్న చిరుతల రామాయణం కన్నుల పండుగగా కొనసాగుతోంది. గ్రామంలోని ప్రజలంతా ప్రదర్శన జరుగుతున్న మైదానానికి వచ్చి భారీ సంఖ్యలో వీక్షిస్తున్నారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ నేటి కాలంలో యువత చరవాణిలకు బానిసలుగా మారి చెడు మార్గంలో నడుస్తున్న సమయం ఈ కార్యక్రమం నెల నుండి రెండు నెలలుగా కళాకారు లు శిక్షణ తీసుకొని ఆనాటి దేవతల కాలంలో జరిగిన ఈ యక్షగానం ను ప్రజలకు కళాకారులు చూపిస్తున్న రామాయణ గాదని ప్రజలు ఎంతో సంతోషంగా వీక్షిస్తున్నారు. ఈ రామాయణాన్ని వీక్షించి వారిలో మార్పు వస్తే మాకు అదే ఆనందమని మాట్లాడారు. మానవజాతికే అన్నదమ్ములంటే రామలక్ష్మణులు ఆదర్శమన్నారు.



# రెండు కిడ్నీలు చెడిపోయిన తన భర్తకి కిడ్నీ ఇస్తున్న భార్య

**ఆపరేషన్ కి దాతలు సహాయం చేయండి**
**దాతల సహాయం అందకపోతే**
**ఆ కుటుంబానికి మరణమే శరణం.!**
**భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు**
**భార్య పోరాటం**

మల్లాపూర్ ఏప్రిల్07, ప్రజా జ్యోతి: రెండు కిడ్నీలు చెడిపోయి, చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్తని బ్రతికించండి అంటూ దాతల్ని వేడుకుంటుంది ఓ భార్య. తన భర్త ప్రాణాలు కాపాడుకునేందుకు తన కిడ్నీని ఇవ్వడానికి సిద్ధపడింది. వివరాల్లోకి వెళ్తే మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ఓ మధ్యతరగతి కుటుంబాన్నీ కిడ్నీ సంబంధిత వ్యాధితో విధి వంచించింది. సామల్ల తిరుపతి గత నాలుగేళ్లుగా రెండు కిడ్నీలు చెడిపోయి డయాల్సిస్ మీదే ఆధారపడి బ్రతుకుతున్నాడు. నాలుగేళ్లుగా ఎలాంటి పని చేయకపోవడంతో ఉన్న డబ్బులు నెలసరి మందులకు ఖర్చవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కుదేలయింది. తిరుపతి కిడ్నీల ఆరోగ్యాన్ని పరిశీలించిన డాక్టర్లు కనీసం ఒక కిడ్నీని మార్పిడి చేస్తే తప్పా అతడు బ్రతడం కష్టం అని చెప్పడంతో,అతని భార్య లావణ్య తన కిడ్నీని ఇవ్వడానికి సిద్ధమయ్యింది.కానీ ఆపరేషన్ నిమిత్తం మూడు లక్షల రూపాయలు కావాలని డాక్టర్లు చెప్పడంతో,డబ్బులు లేక ఆ దంపతులు మరణమే శరణ్యం అంటూ తల పట్టుకు కన్నీరు మున్నీరగా విలపిస్తున్నారు. అసలే మధ్యతరగతి కుటుంబం అవడంతో ఈ దారుణ పరిస్థితుల్లో ఆ దంపతులకు దాతలు ఆశరగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దాతలు తమకు





తోచిన సహాయాన్ని ఫోన్ పే / గూగుల్ పే 8309424664 నెంబర్ కి చందా లేదా విరాళం రూపంలో పంపి వారిని ఆదుకోవాలని లావణ్య వేడుకుంది.

# బిజెపిలో చేరిన బిఆర్ఎస్ యువ నేతలు

**శంకరపట్నం బీజేపీ లో భారీ చేరికలు**
**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన**
**ఎంపీ బండి సంజయ్**

శంకరపట్నం, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మహమ్మద్ ఖాజా పాషా, నాయకులు, యువజన సంఘాల నాయకులు శంకరపట్నం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కేశవ పట్నం ఎంపీటీసీ 2 ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ లోని ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు



బండి సంజయ్ కుమార్ వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్, అర్కండ్ల, కేశవపట్నం మాజి ఉప సర్పంచులు చెర్ల శ్రీనివాస్, బొంగోని కుమార్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్, యువజన నాయకులు, పంజాల అనీల్ గౌడ్, కునారపు శ్రీనాథ్, బైరి రాజు, బొంతల రవి, మెడిశెట్టి రాజేష్, గుర్రం పవన్, రాసమల్ల సుధాకర్, రాసమల్ల రాజు, జూపల్లి రమేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు, ఎంపిటీసి ఎనుగుల అనీల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, సీనియర్ నాయకులు దొంగల రాములు, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జివిఆర్ జన్మదిన వేడుక




శంకరపట్నం, ప్రజాతంత్ర, ఏప్రిల్ 7: కరీంనగర్ జిల్లా, మానకొండూరు మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలోఆదివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు(జివిఆర్ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు కరీంనగర్ ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ, పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్, అతిథులుగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తుల ఉమా, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాసులు హాజరై ఆయనకు గజమాలవేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి తినిపించారు. మానకొండూరు గ్రామానికి చెందిన ఃభార్గవ సాయి ఫణీంద్ర ఒంటిపై టీ షర్ట్ ఆకారంలో గులాబీ రంగు పై జివిఆర్ చిత్రపటం వేసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి తన వీరాభిమానం చాటుకున్నాడు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. ఈ కార్యక్రమంలో మానకొండూర్ జెడ్పిటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ , మండల యూత్ అధ్యక్షుడు ఆడప శ్రీనివాస్ , బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు, మాజీ సర్పంచులు రొద్ద పృథ్విరాజ్, రామంచ గోపాల్ రెడ్డి, ఎనగందుల సుదర్శన్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## చూడముచ్చటగా మల్లన్న స్వామి జాతర మహోత్సవం

**భోనాలు సమర్పించిన మహిళలు**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామంలో అదివారం మల్లన్న జాతర మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు మల్లన్న స్వామికి బోనాలు సమర్పించారు, మల్లన్న స్వామి కళ్యాణం ఘనంగా జరిగింది. ఒగ్గు కళాకారుల బృందం చేసిన విన్యాసాలు పలువురిని అలరించాయి .పూజారులు మల్లన్న స్వామికి పట్నలు వేసి పూజలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు , మాజి సర్పంచ్ కల్లెడ లక్షణ, ఎంపీటీసీ బసెట్టి రాధ,నాయకులు కల్లెడ గంగాధర్, అవుట్ల లక్ష్మణ్ ,దాసరి గంగనర్సయ్య, కున రాకేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



